
# చేట్లెచ్చినారు గాదా?

ఆదూరి
వెంకట సీతారామమూర్తి




"ఈ పాలెనా మా కుటుమాని కో కారుడ్ని రాస్తాడో రాయుడో" అనుకుంది అన్నమ్మ. ఏ యేడు కాయేడే ఆశ ఆశగానే మిగిలి పోతూంది.

చినుకులు రాల్చని మేఘాల్లా ఎన్నికల ముందు వాగ్దానాల్లా అన్నట్టు ఎన్నికలూ వోచ్చాయి.

"ఇధ్గిదిగో నీ చీటి. పెందరాడే వోచ్చేసి వోటేసేయాల. ''తెల్సుగా దేని కెయ్యాలో. మీ మేస్త్రీల్లకి గూడ జెప్పినాం. మరంచేత...మర్చిపోక..."

చెప్పిందే చెప్పేరు. ఎప్పుడూ చెప్పేదే. కానీ వాళ్ళు చేసిందేముంది తనకు?

ఆ ఆలోచనే వింతగా కప్పించింది అన్నమ్మకు.

"ఈ బూపెపంచకం మీద తనెవురు తన సేతి మీంచి ఓ మంతిర్ని అంపించడ మేటి?" ఒక విధంగా గర్వంగానే అన్పించిందామెకు.

పాతిక వేల జనాభా గల ఆ పట్నంలో ఉంటూంది అన్నమ్మ. ఆ పట్నంలో వో ఎరువుల ఫేక్టరీ ఉంది. వో చేపల రేవూ ఉంది. ఉత్తరాన విశ్వవిద్యాలయమూ, దక్షిణాన దుర్గ గుడీ ఉన్నాయి. పేదోళ్ళ సమస్య ల్లాంటి కెరటాల సముద్రమూ తూర్పునుంది. పడమర వైపు పెరిగిపోయే కొత్త వూరి చివార్లో వో పాకలో ఉంటూంది అన్నమ్మ. అన్నమ్మ, భర్త ఇద్దరూ కూలీలే. అయితే భర్త గవర్నమెంటు కంట్రాక్టరు దగ్గర నెలవారీగా పన్జేస్తాడు. అన్నమ్మ మాత్రం ఏ రోజు కా రోజే పని వెతుక్కోవాలి.

ఎన్నికల గొడవతో వూరంతా సందడిగా ఉంది. సినిమా పాటలతో రోడ్లన్నీ హడావుడిగా ఉన్నాయి. 'ఈ మారైనా మంచోళ్ళొస్తే కూసింతైనా బాగు పడతం" అంటున్నారు కొందరు కూలీలు. కూలీ నాలీల కోసం ఎన్నో సదుపాయాలు కలిపిస్తారట. కుటుంబానికో యిల్లిచ్చి దీపం పెడతారట. పిల్లలకు ఉచితంగా చదువులూ బళ్ళో భోజనాలూ జీవనోపాధి కల్పించుకోవడానికి అప్పుగా సొమ్మూ. ఎన్నో ఇస్తామంటున్నారు. మరింకా ఏమేమో చేస్తామంటున్నారు.

అవన్నీ వింటూంటే చాలా ఆనందం కలుగుతూంది అన్నమ్మకు. ఏటా వచ్చే తుఫాన్లకి పొలాలన్నీ పనికిమాలినవైపోతే, కూలి దొరకని స్థితిలో కడుపు చేతో పట్టుకుని పట్నం వచ్చేశారు. కండలన్నీ కరిగి పోతున్నాయి కాని కూడ్డం కనిపించటం లేదు.

చూస్తుండగానే కొత్త కొత్త ఇళ్ళు లేచిపోతున్నాయి. వూరు పెరుగుతూంది. కంట్రాక్టర్లు బాగుపడుతున్నారు. మేడమీద మేడేసుకుంటున్నారు. కానీ తన పాక మాత్రం మూడేళ్ళలో నాలుగు మార్లు నాలుగు చోట్లకు మారింది. కూలి రేటు నాలుగు నించి ఆరుకు మాత్రమే పెరిగింది. ధరలు మాత్రం బాగానే పెరిగాయి. తన నోటి మంచితనం వల్ల నలుగురి అమ్మలకూ నాలుగు పనులూ చేసి పెట్టే వారి సానుభూతినీ, దయనూ సంపాదించింది.

పనిపిల్ల రాలేదు అంట్లు తోమి పెట్టమని ఒకరూ, మరమూసేసేరుట పిండి దంపమని ఒకరూ, ఎవరేం చెప్పినా కాదనదు. అందుచేతే ఇంట్లో

గింజలు నిండుకున్నా, కూలి లేని రోజు కూర లేకపోయినా ఎలాగో జరిగి పోతూంది.

అయితే చలి కాలంలోనూ, వర్షా కాలంలోనూ రోజులు కష్టంగానే గడుస్తాయి. కట్టడాల పని వర్షాల వల్ల ఆగిపోయి కూలి ఉండదు. తిండి గింజలకు కటకట అవుతుంది. చలిలో గుడ్డ ల్లేని పిల్లలు వణికి పోతూంటే జాలీ, ఏడుపూ రెండూ వస్తాయి.

తమ లాంటి బీదా బిక్కీ కోసమే ప్రభుత్వం చవగ్గా బియ్యం, బట్ట సరఫరా చేస్తూందని విని చాలామార్లు చౌకదుకాణాల చుట్టూ తిరిగింది. అడిగిన ప్రతిసారీ సరుకు రాలేదనే జవాబు. తీరా సరుకు వచ్చిన నాడు తెలిసింది అవి కార్డుమీద గాని ఇవ్వరని. అక్కడున్న అందరికీ కార్డు లున్నాయి. మేడలోని అయ్యగారికీ ఉంది కార్డు. పెంకుటింటి మేష్టారు బాబుకీ కార్డుంది. కిరాణా దుకాణం సేటుకీ ఉంది. అత్తరు సాయేబుకీ ఉంది కార్డు. అందరికీ ఇచ్చిన కార్డు మరి తమ కెందు కివ్వ లేదో అర్థం కాలేదు అన్నమ్మకి. ఎందు కివ్వలేదో ఆరా తీసేకంటే పని జరిగే మార్గం చూసుకోడమే ఉత్తమంగా తోచింది. డబ్బున్న అమ్మ లెవరూ కార్డుమీద బియ్యం, గుడ్డ తీసుకోరు. అందుచేత ఎప్పుడేనా అవసర మొస్తే ఎవర్నేనా కార్డు అడిగి తీసుకో డమే.

అలాంటిది... ఇన్నాళ్ళకి 'మళ్ళొచ్చి వోట్లేయ్యాలి సుమా' అని వోట్ల కోసం చీట్లిస్తే ఆశ్చర్య మేసింది. ఆ తరవాత గుర్తొచ్చి ఆలోచించింది— 'వోటు చీటీ రాసినోడు తనకి రేషను కార్డు మాత్రం ఎందుకు రాయడూ' అని.

అందుచేతే 'ఈ సా రెవుడేనా వస్తే అడిగేయాలి' అనుకుంది. కానీ వోట్లేసే రోజు ఉదయం వరకూ మళ్ళీ ఎవరూ రానే లేదు.

ఉదయం మాత్రం రిక్షా ఎక్కించి తీసుకెళ్ళి, గుర్తు చెప్పి, చేతిలో రెండ్రూపాయల నోటుంచీ తమ పనిసి మాత్రం సాధించుకున్నారు.

● ● ●

వోట్ల పండగై పోయింది. వూరేగిం పులూ, బేండు మేళాలూ, వొంక టిండాలూ సరేసరి! కొత్త రేషన్ కార్డు లిస్తున్నారని, పేర్లు రాస్తున్నా రని తెల్సి పరుగెత్తింది అన్నమ్మ. ఈ మధ్య కాలంలో ధరలు అనుకోని విధంగా పెరిగి పోయాయి. బియ్యం ధర నాలుగు రూపాయలకు దగ్గరగా వచ్చేసింది. నూనె ధర సరేసరి. దీపం బుడ్డిలో కైనా కిర్సనాయిలు దొరక డమే లేదు. బట్ట సరేసరి.

ఎప్పుడూ అడగ్గానే కార్డులు ఇచ్చే వారుకూడా ఇవ్వడం మానేశారు. మా క్కావాలంటే మాక్కావాలన్నారు. అక్కర్లేక పోయినా కొని, బీదా బిక్కీకి ఎక్కువ ధర కమ్మడం మొదలెట్టేరు.

అందుచేత వోట్లనాడు కన్పించినా, కార్డులు రాసేవాడు కన్పించినా వదల కూడ దనుకుంది అన్నమ్మ. ఎలాగైతేనేం పట్టుకుం దో రోజు ఆ ఆసామీని.

"ఎక్కడుంటున్నావ్?" అడిగా డతను.

"ఇక్కడ్నే. ఆ చివారి గుడిసె."

"ఏం చేస్తాడు నీ యజమాని?" చెప్పింది.

"ఎంతొస్తుంది నెలకి?"

"కాయకష్టం చేసుకునేవోళ్ళం. ఇంతని ఏటి, బాబూ? బీదోళ్ళం" అంది.

"ఇంట్లో ఎంతమంది ఉంటారు?"

"అరుగురం, బాబయ్యా. మావిద్దరం, పిల్లలు నలుగురూ."

అతను తలెత్తి చూసి "నీ పాత కార్డేది" అన్నాడు.

"లేదు, బాబయ్యా. ఎప్పుడూ రాయలేదు."

"ఎప్పుడూ రాయకపోతే ఇప్పు డెలా రాస్తాం, ఇంతకీ నీ గుడిసెకి నెంబరుందా?"

"నెంబరేటి, బాబూ? గడి కో సోటికి మారేవోళ్ళం."

"రోజు కో దగ్గరికి మారుతూంటే ఎలా రాస్తాం?"

"బియ్యం, గుడ్డ, నూనె బయట కొనుక్కోలేక పోతున్నం, బాబయ్యా."

"ఇన్నాళ్ళూ ఎలా కొనుక్కున్నావో ఇప్పుడూ అలాగే కొనుక్కో. మీలాం టోళ్ళకి కార్డు లివ్వలేం" అన్నాడు.

అన్నమ్మ బుర్రలో ఆ క్షణాన ఏదో మెరిసింది. "అన్నట్టు, బాబూ, నాకు తెలవ కడుగుతానూ—. మరి వోట్ల చీటీ ఎలగిచ్చేరూ" అంది.

ఒక్క క్షణం చూసి "వోటేశావా" అన్నా డతను. తలూపింది అన్నమ్మ.

"ఏ పాటికో తీసుకుని దొంగో టేసుంటావ్. అవునా? అదిప్పుడు కుదర్దు?" అంటూ సాగిపోయాడు. అన్నమ్మ కేం అర్థం కాలేదు. అవసరానికి వాడుకుని, అవసరం తీరాక విసిరేసిన ఎంగిలాకులా మిగిలిపోయింది, అన్న పూర్ణ దేశంలో పుట్టిన అన్నమ్మ.

✱

నూతనయవ్వనం పొందండి
సంతానవంతులు కండి. చర్మవ్యాధుల
నుండి విముక్తులు కండి.



హస్త ప్రయోగము వలన కలుగు నరముల బలహీనత. శీఘ్రస్ఖలనము అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి. సంతానము లేకపోవుట. సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స, పోస్టుద్వారా చికిత్స కలదు.

క్యాంపులు: ప్రతి ఆదివారం భీమవరం. షణ్ముఖలాడ్జి నందు ఉ॥ 9 గం॥ నుండి సా॥ 6-30 గం॥ వరకు ప్రతినెల 1, మరియు 16. తేదీలలో "రాజమండ్రి" హోటల్ అప్సర లో మధ్యాహ్నం 12 గం॥ నుండి రాత్రి 9 గం॥ వరకు

డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేద భిషక్, సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ-521 301
ఫోన్స్: 522 అండ్ 540



చెవుడు

మా స్పెషలిస్టు శ్రీ హరికృష్ణన్ గారిని సంప్రదించి మీ చెవిటికి సరిపడే వినికిడి సాధనకై సలహా పొందండి. వారు ఆడియోమీటర్లతో మీ చెవులను పరీక్షించి మా వద్దగల వివిధ ప్రపంచ ప్రఖ్యాత శ్రవణ యంత్రములు (ఫిలిప్స్, నోవాక్స్) మీకు తగినవి నిర్ణయిస్తారు. మీ వద్దగల శ్రవణ యంత్రములను తక్షణమే మరమ్మత్తు చేసి ఇవ్వగలరు. విడిభాగములు కూడా మావద్ద లభించును.

ఈ క్రింది చోట్లవారిని కలవండి!

| | | | | |
|---|---|---|---|---|
| విశాఖపట్టణము | హోటల్ డాటె | ప్రతినెలా | 15 | వతేది. |
| కాకినాడ | శ్రీద్వారకా లాడ్జి | " | 16 | " |
| రాజమండ్రి | హోటల్ శ్రీదుర్గ | " | 17 | " |
| తణుకు | హోటల్ మధుమతి | " | 18 | " |
| విజయవాడ | వెల్‌కం హోటల్ | " | 19 | " |
| గుంటూరు | ఉడిపి శ్రీకృష్ణభవన్ | " | 20 | " |

సంప్రదించు వేళలు: ఉ: 9 గం: నుండి సా: 5 గం: వరకు.

MEINMRE|83




నియో మోడరన్ రేడియో & ఎలెక్ట్రానిక్స్
లక్ష్మీనరసు మాన్షన్. 95 పార్క్‌లేన్. సికింద్రాబాద్-3. ఫోన్: 76700